క్లుప్తంగా

వైఎస్సార్‌టీపీ టికెట్‌కు సమ్మయ్య దరఖాస్తు



జనగామ : జనగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్సార్‌టీపీ పక్షాన బరిలో నిలిచేందుకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గొరబోయిన సమ్మయ్య దరఖాస్తు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో లోటస్‌పాండ్ వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో చేసుకున్నారు. నర్మెట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాల అధ్యక్షులు మార్క రమేష్, పురగోని శ్రీకాంత్ గౌడ్, వగలబోయిన శ్రీకాంత్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి ఈర్మియా..



స్టేషన్‌ఘన్‌పూర్: వైఎస్సార్‌టీపీ ఘన్‌పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సంగాల ఈర్మియా ఘన్‌పూర్ అసెంబ్లీ నుంచి పార్టీ తరపున పోటీ చేసేందుకు సోమవారం అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లోని వైఎస్సార్‌టీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డికి దరఖాస్తును అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు గొరబోయిన సమ్మయ్య, యూత్ అధ్యక్షుడు ఊరడి శ్రీనివాస్, పార్టీ ధర్మసాగర్, చిల్పూరు, వేలేరు మండలాల అధ్యక్షులు టేకుమట్ల విష్ణు, దార మోహన్, నిఖిల్, కన్నెబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

చర్మ కార్మికుల జిల్లా కమిటీ ఎన్నిక


మల్లేశం


కుమారస్వామి

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ మాదిగ చర్మ కార్మికుల సంఘం జిల్లా నూతన కమిటీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదె కుమారస్వామి, ఉపాధ్యక్షుడు అనంతపురం చంద్రమౌళి ఆధ్వర్యంలో సోమవారం డివిజన్‌కేంద్రంలో ఎన్నుకున్నారు. కమిటీ జిల్లా అధ్యక్షుడిగా రాజారపు మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా చేపూరి కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా మారపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా గాదె ఈశ్వరయ్య, కోశాధికారిగా కుర్చపల్లి ప్రేమానందం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కమిటీ సూచనల మేరకు చర్మకారుల సమస్యల పరిష్కారానికి, లెదర్ పరిశ్రమల భూములు, దళితుల అసైన్డ్ భూముల పరిరక్షణకు పనిచేస్తామన్నారు.

బీఆర్‌ఎస్ బూత్ కమిటీల..

లింగాలఘణపురం: మండల కేంద్రంతో పాటు క్లౌం, ఏనెబావి, మంథోనిగూడెం, మాణిక్యాపురంలో సోమవారం బీఆర్‌ఎస్ బూత్ కమిటీలను నియమించారు. కార్యక్రమాల్లో క్లస్టర్ ఇన్‌చార్జులు దుంబాల భాస్కర్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, కుమారస్వామి, నాయకులు గవ్వల మల్లేశం, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీశైలం, ఉపేందర్, కారంపురి చంద్రయ్య, శ్రీనివాసురెడ్డి, విజయ్‌భాస్కర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

రెడ్‌ఫ్లాగ్ జిల్లా నూతన కార్యవర్గం..


భుజేందర్

దేవరుప్పుల: సీపీఐ(ఎంఎల్ రెడ్‌ఫ్లాగ్) జిల్లా నూతన కార్యవర్గం కార్యదర్శిగా మాన్యపు భుజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ విభాగం రాష్ట్ర కార్యదర్శి లింగపల్లి సత్యవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులుగా రుద్రంగి సుధ, తూర్పాటి సారయ్య, బొడ్డు సరిత,ససురేష్, రాజు, రంజిత్‌లను ఎన్నుకున్నారు. కేంద్ర కమిటీ సభ్యులు ప్రసాద్ బాబు. రాష్ట్ర ఎన్నికల విభాగం కార్యదర్శి డి రాజేష్ , ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

బచ్చన్నపేట/నర్మెట/జనగామ రూరల్: జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ సభకు పార్టీ శ్రేణులు పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో సోమవారం తరలివెళ్లారు. సభకు తరలిన వాహన ర్యాలీలకు ప్రజాప్రతినిధులు, నాయకులు జెండా ఊపి ప్రారంభించారు.

భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు పూజలు


బచ్చన్నపేట: దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు


జఫర్‌గఢ్: తమ్మడపల్లి (జి)లో..


స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో..

స్టేషన్‌ఘన్‌పూర్: జంటపట్టణాలైన స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లిలో నిర్వహిస్తున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం భక్తులు దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. శివునిపల్లి బరోడా బ్యాంక్ వద్ద, ఘన్‌పూర్‌లో ఎల్లమ్మగుడి సమీపాన ఏర్పాటు ప్రత్యేక మండపాలలో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు దిడ్డి సత్యం, గోరంతల రాజు, కేశోజు అమరేందర్, సుతారి శ్రీరాములు, గుర్రాల తిరుపతి, డాక్టర్ బూర్ల రాజు, నీల రాకేష్, యాదగిరి, రవి, సోమయ్య, బంగ్లా శ్రీను, సురేందర్ పాల్గొన్నారు.


చిల్పూరు: మల్కాపూర్‌లో దుర్గామాతకు పూజ చేస్తున్న మాలధారులు

బచ్చన్నపేట: దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో అమ్మవారిని శాకంబరీగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

జఫర్‌గఢ్: తమ్మడపల్లి (జి)లో దుర్గామత ఆలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు అన్నం బ్రహ్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చిల్పూరు: మల్కాపూర్‌లో ఆర్‌జీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో అర్చకులు చొల్లేటి రాజేశ్వరశర్మ వేద మంత్రాల నడుమ రెండో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కడియం శ్రీహరి విజయానికి కృషి


కమిటీలను ప్రకటిస్తున్న శ్రీధర్‌రావు

చిల్పూరు: బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి భారీ మెజార్టీతో విజయానికి బూత్ కమిటీలు కృషి చేయాలని చిల్పూరుగుట్ట ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. మండలంలోని పల్లగుట్టలో సోమవారం బూత్ కమిటీలను గ్రామ శాఖ అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి అధ్యక్షతన ప్రకటించారు. ఈ సందర్భంగా పలుసూచనలు చేశారు. కమిటీలో బొట్టు చేరాలు, జీడీ ఆనందం, చొక్కయ్య, బత్తిని శ్రీను, పేరాల సుధాకర్, గుర్రం యాదగిరి, చంద్రమౌళి, వేల్పుల గట్టయ్య, చల్లారపు శ్యాంకుమార్‌రెడ్డి, కుంచాల రాజు తదితరులు ఎన్నికయ్యారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, బాసెట్టి జయప్రకాష్, కన్నెబోయిన మల్లేషం , వెంకట్రాజం, అశోక్‌పాల్ ఉన్నారు.

‘సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి’



జఫర్‌గఢ్: సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను మళ్లీ గెలిపిస్తాయని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఇల్లందుల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని తీగారంలో పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ గోనే జైపాల్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు గోనే సంధ్యారాణి రాజేష్, రైతు కోఆర్డినేటర్ గడ్డం రవీందర్, ఎల్మకంటి స్వామి, నాగరాజుచ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి


మాట్లాడుతున్న వెంకన్నగుప్తా

స్టేషన్‌ఘన్‌పూర్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించేదిశగా పార్టీ శ్రేణులు ఐక్యంగా కంకణబద్ధులై పనిచేయాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్నగుప్తా అన్నారు. ఇప్పగూడెంలో బీఆర్‌ఎస్ క్లస్టర్ సమావేశాన్ని పార్టీ జిల్లా నాయకుడు పల్లె రవీందర్‌గౌడ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. ఎలాంటి విభేదాలకు స్థానం లేకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని, బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించి సత్తా చాటాలన్నారు.

అసహనం వ్యక్తం చేసిన సర్పంచ్ పరశురాములు

బీఆర్‌ఎస్ ఇప్పగూడెం క్లస్టర్ సమావేశంలో పార్టీ నాయకుడు, గ్రామసర్పంచ్ జక్కుల పరశురాములు కమిటీల విషయమై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ కోసం మొదటి నుంచి పనిచేసిన వారికి క్లస్టర్ కమిటీలో స్థానం ఇవ్వలేదని, పార్టీకి నష్టం వాటిల్లే పనులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు తోట వెంకన్న, నెలమంచ అజయ్‌రెడ్డి, దైద ఇలిషన్, రాంనర్సయ్య, చట్ల యాకయ్య పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ప్రమాదవశాత్తు లారీ బోల్తా



బచ్చన్నపేట: ప్రమాదవశాత్తు లారీ బోల్తా పడిన ఘటన బచ్చన్నపేట-జనగామ రహదారిపై తమ్మడపల్లి గ్రామం వద్ద సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ వైపు నుంచి బొగ్గు లోడుతో బచ్చన్నపేట వైపు వస్తున్న లారీ తమ్మడపల్లి వద్ద నిర్మిస్తున్న కల్వర్టు వద్ద అదుపు తప్పి రోడ్డు పక్కన గుంతలో పడింది. ఈ ప్రమాదంతో డ్రైవర్, క్లీనర్‌లకు స్వల్ప గాయాలు కాగా గ్రామస్తులు వెళ్లి బయటకు తీశారు. రోడ్డు పనుల్లో హెచ్చరికలు లేకపోవడం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు.

కేసు నమోదు

తరిగొప్పుల: నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులో విక్రయించేందుకు మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపారు. మండలకేంద్ర శివారు ఎన్యా నాయక్ తండా క్రాస్‌రోడ్ వద్ద సోమవారం వాహన తనిఖీలు చేస్తుండగా బోజ్యాతండాకు చెందిన బానోత్ సోమ్లా ఇంటి వద్ద విక్రయించేందుకు ద్విచక్రవాహనంపై మద్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. రూ.4,720 విలువల మద్యం, బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకొని సోమ్లాపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ద్విచక్రవాహనంపైకి దూసుకెళ్లిన టిప్పర్



తరిగొప్పుల: డ్రైవర్ నిర్లక్ష్యంతో పక్కనే వెళ్తున్న ద్విచక్రవాహనంపైకి టిప్పర్ దూసుకెళ్లిన సంఘటన మండలకేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. హనుమకొండ ప్రాంతానికి చెందిన అశోక్ లేలాండ్ టిప్పర్ కంకర రాయిని బచ్చన్నపేటలో అన్‌లోడ్ చేసి వస్తోంది. ఈ క్రమంలో మండలకేంద్రం గాంధీ విగ్రహం సమీపంలో మలుపు తిరుగుతున్న క్రమంలో మండలకేంద్రానికి చెందిన మేరుగు శ్రీనివాస్ ద్విచక్రవాహనంపైకి దూసుకెళ్లింది. ఇది గమనించిన శ్రీనివాస్ బైక్‌పై నుంచి దూకడంతో పెను ప్రమాదం తప్పింది. టిప్పర్ ముందు చక్రం బైక్‌పై నుంచి వెళ్లడంతో బైక్ నుజ్జునుజ్జు అయ్యింది. విషయం తెలుసుకున్న ఏఎస్సై గౌస్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి టిప్పర్, బైక్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

సబ్బండ వర్గాల అభ్యున్నతి బీఆర్‌ఎస్ లక్ష్యం


ప్రశాంత్‌కు కండువా కప్పుతున్న ఎర్రబెల్లి

దేవరుప్పుల: సబ్బండ వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు అన్నారు. సోమవారం సింగరాజుపల్లిలో కామారెడ్డిగూడేనికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకుడు మొలుగూరి ప్రశాంత్.. ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. బీఆర్‌ఎస్ మండల నాయకులు పల్ల సుందర్‌రామిరెడ్డి, మనోహర్‌రావు, బస్వ మల్లేషం, చింత రవి, బిల్లా యాదవరెడ్డి, గడ్డం రాజు. గోపాలుదాసు మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి


రఘునాథపల్లి: మాట్లాడుతున్న నరేందర్

రఘునాథపల్లి: రానున్న ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర విజయమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు మేకల నరేందర్ అన్నారు. సోమవారం మేకలగట్టు, రామరాయనిబంగ్లా, ఎర్రగడ్డతండా, పొట్టిగుబ్బటి తండాలో పార్టీ కార్యకర్తల సమావేశాల్లో కాంగ్రెస్ బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, ఎంపీటీసీ బానోత్ భిక్షపతినాయక్, జిల్లా నాయకులు తోటకూరి రమేష్, కావటి భాస్కర్‌యాదవ్, గోపగోని నారాయణ, వెంకట్‌నాయక్, ఉడత గోపాల్, బద్రునాయక్, సీతారాంనాయక్, బక్క కొమురయ్య, శ్రీహరి ప్రకాష్ పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలపై ఇంటింటా ప్రచారం


దేవరుప్పుల: ప్రచారం చేస్తున్న నాయకులు

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇంటింటా అమలు చేసే ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలపై దేవునిగుట్టలో యూత్ కాంగ్రెస్ మండల ప్రతినిధి ఉప్పల అనిల్‌కుమార్ సోమవారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచరణలో సాధ్యమయ్యే పథకాలు కాంగ్రెస్ చేపడితే ఆమలు చేయలేని పథకాలతో బీఆర్‌ఎస్ మరోసారి మోసం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు గనుపాక నాగరాజు, జిలకర కిషన్, చింత ఉపేందర్, అఖిల్, వంశీ, ప్రవీణ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు దరవత్ శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు నర్సింహ, కార్యదర్శి శ్రీరాం, యూత్ అధ్యక్షుడు నరసింహ, భాస్కర్, రాంకోటి, దేవేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న ఆర్యవైశ్య ప్రతినిధులు

జనగామ: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని జనగామ వైశ్య ప్రముఖుడు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్యకు సోమవారం స్థానిక ఆర్యవైశ్య ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. పలు సామాజికవర్గాల అభ్యున్నతి మాదిరి ఆర్యవైశ్య పేద కుటుంబాలకు బాసటగా ప్రభుత్వం నిలిచేలా తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో గొడిశాల శివరామకృష్ణ, నాగమల్ల సంతోష్, రామిని క్రాంతి,కొత్తపల్లి ధనసాగర్, రామిని ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

‘కాంగ్రెస్ మేనిఫెస్టోను బీఆర్‌ఎస్ కాపీ కొట్టింది’


దేవరుప్పుల: ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

దేవరుప్పుల: ప్రజాసంక్షేమ కోణంలో తలపెట్టిన కాంగ్రెస్ మేనిఫెస్టోను బీఆర్‌ఎస్ కాపీ కొట్టి ప్రజలను మాయచేయాలని చూస్తోందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. సోమవారం తొర్రూరు గ్రామంలో రుద్రోజు భాస్కరచారీ, పురుషోత్తం ఆధ్వర్యంలో పెద్దమడూరుకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగులు, నిలువనీడలేని పేదల అభ్యున్నతిని విస్మరించి ఓట్ల కోసమే బీఆర్‌ఎస్ మేనిఫెస్టో తయారు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్‌లో చేరినవారిలో రెడ్డి లక్ష్మయ్య, చిర్ర రవి, నారెడ్డి ఉప్పలయ్య, కర్రె సోమయ్య, ఊడుగుల యాదయ్య, మునిగొండ జీవన్, గనుపాక ప్రదీప్, పానుగంటి భాను, మునిగొండ సందీప్, అంజి ఉన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో రమేష్, మారాలు, రవి, ప్రభాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌లో చేరిక

పాలకుర్తి టౌన్: మండలంలోని లక్ష్మీనారాయణపురంలో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి 70 మంది కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజవకవర్గంలో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికునిలా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొమురయ్య, మాజీ అధ్యక్షుడు పోగు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ బండిపెల్లి మణెమ్మ, వార్డు సభ్యులు నాగమ్మ, శారద, డాక్టర్ చిరంజీవి, అగయ్య, పల్లె పర్శరాములు, మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ బండమల్లు పాల్గొన్నారు.

నాయకుల ముందస్తు హౌస్ అరెస్ట్


హౌస్ అరెస్ట్‌లో దశమంతరెడ్డి, తదితరులు


బేజాటి బీరప్ప


సీపీఎం నాయకులు

జనగామ: జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ బహిరంగ సభకు సీఎం కేసీఆర్ రాక పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డితో సహా పలువురిని ముందస్తు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా దశమంతరెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నప్పటికీ కోడ్‌ను తుంగలో తొక్కి అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అన్నారు. భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, సీనియర్ నాయకుడు కల్నల్ భిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి, కోట వినోద్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఆకుల క్రాంతి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మద్దోజు రవితేజ తదితరులు ఉన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: జిల్లా కేంద్రానికి సీఎం కేసీఆర్ రాక సందర్భంగా పలు పార్టీల నాయకులను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేశారు. బీజేపీ, ఎమ్మార్పీఎస్ నాయకులను అరెస్టు చేసి సాయంత్రం సొంత పూచీకత్తుపై వదిలేశారు. సీఎం సభలో ఎలాంటి అల్లర్లు జరుగకుండా ముందస్తుగా అరెస్టు చేసినట్లు ఎస్సై కంకల సతీష్‌కుమార్ తెలిపారు.

సీపీఎం నాయకుల..

జనగామ రూరల్: సీఎం కేసీఆర్ జనగామ పర్యటన నేపథ్యంలో సోమవారం సీపీఎం నాయకులను పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సీపీఎం నాయకులను అరెస్ట్ చేయడం పిరికిపంద చర్య అన్నారు. ఎన్నికల నిబంధనలు ఉన్నప్పుడు ఇలాంటి చర్యలు అప్రజాస్వామికమని కలెక్టర్ వెంటనే స్పందించి నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. పోలీసులు అరెస్టు చేసినవారిలో ప్రకాష్, భూడిద గోపి, విజేందర్, సందీప్, ఉన్నారు.

జీపీ రికార్డుల తనిఖీ

బచ్చన్నపేట: గ్రామాల్లో పన్నులు వసూలు చేసి జీపీ రికార్డుల్లో జమ, ఖర్చులను పంచాయతీ కార్యదర్శులు నమోదు చేయాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. సోమవారం సాల్వాపూర్‌లో జీపీ రికార్డులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామస్తులు ఇళ్లలోని చెత్తను ఆరుబయట పడవేయకుండా జీపీ ట్రాక్టర్లలో వేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పాలకుర్తి: బమ్మెరలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సుగురు వీరసోములు(60) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం బమ్మెర చేరుకొని వీరసోములు మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, గ్రామ రైతు కోఆర్డినేటర్ దార శంకరయ్య, ఉప సర్పంచ్ శివరాత్రి సుధాకర్, జోగు గోపి, సత్యనారాయణ రావు, రాజు ఉన్నారు.

రాజవరంలో..

చిల్పూరు: రాజవరంలో ముక్కెర రాములు సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ మారేపల్లి తిరుమలకృష్ణమోహన్‌రెడ్డి, ఎంపీటీసీ మారేపల్లి లలితశ్యాంకుమార్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. లింగంపల్లి పంచాయతీ పరిధిలోని కొమ్ముగుట్టకు చెందిన తుత్తురు లక్ష్మి మృతి చెందింది. సర్పంచ్ ఏదునూరి రవీందర్ కుటుంబ సభ్యులైన యాదగిరి, మల్లయ్య, పెద్ద రాజు, చిన్న రాజు, శేఖర్‌లను పరామర్శించి రూ.2 వేల ఆర్థిక సాయంగా అందజేశారు. రచ్చ రచ్చర వీందర్, వెంకన్న, ప్రభాకర్, సంపత్, మల్లేషం, రమేష్, తిరుపతి, రాజు ఉన్నారు.

గొర్రెలు అందించాలి


పశువైద్యాధికారితో మాట్లాడుతున్న గొల్లకురుమలు

పాలకుర్తి టౌన్: గొర్రెల కోసం డీడీలు చెల్లించి ఎనిమిది నెలలు గడుస్తున్నా గొర్రెల యూనిట్లు అందించ లేదని మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన గొల్ల కురుమల నాయకుడు జిట్టబోయిన సమ్మయ్య సోమవారం మండల పశువైద్యాధికారి శశాంక్‌రెడ్డిని కలిసి నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో వాటి కొనుగోలుకు ప్రతి ఒక్కరు ఒక యూనిట్‌కు రూ.43,750 డీడీ చెల్లించామని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఐదు గొర్రెల యూనిట్లను అధికార పార్టీకి చెందిన కొంత మంది నాయకులు మాత్రమే పంచుకున్నారన్నారు. డీడీలు చెల్లించినప్పటికీ గొర్రెలు అందించకుండా అధికార పార్టీ నాయకులు అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. గొర్రెల యూనిట్లు ఇవ్వక పోయినా డీడీలు వాపస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గొల్ల కురుమలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.